W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

19-4-2025





## మంత్రి సార్‌కు కృతజ్ఞతలు..

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మొదటి విడత

డబ్బులు విడుదల..

ఇంచార్జ్ ని సన్మానించిన లబ్ధిదారులు..

02



10

## చింతకానిలో ఫైవ్‌స్టార్ ఫైనాన్స్ దుర్మార్గం!

- కట్టాల్సింది కట్టినా... మరీ ఇంత వేధింపా?
- న్యాయస్థాన ఆగ్రహం... అయినా మారని ఫైనాన్స్ కంపెనీ తీరు
- ఇంటిపై బెదిరింపులు... మహిళాపై వేధింపుల మోత
- ఖమ్మంలో అడ్డంగా బయటపడిన ప్రైవేట్ ఫైనాన్స్ దందా




08

## ఖమ్మంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

ఖమ్మం నియోజకవర్గంలోని 39వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మాడూరి ప్రసాద్ ఆధ్వర్యంలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు సాదు రమేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దొబ్బెల సౌజన్య, మేయర్ పూనుకోల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంగా దొరికిన దొంగలు

**పది ఆస్పత్రుల అనుమతుల రద్దు**

**సీఎంఆర్ఎఫ్‌లో అవకతకలపై విచారణ**

- గత ప్రభుత్వంలో అక్రమాలపై విచారణలో తేలిన నిగ్గు
- అక్రమాల్లో రాష్ట్రంలోనే ఖమ్మం టాప్

ఖమ్మం, మహా

ఖమ్మం జిల్లా లోని పది ఆస్పత్రులు అక్రమాలు చేసి అడ్డంగా బుక్ అయ్యారు. ప్రభుత్వం విచారణ చేసి దొంగలపై చర్యలు తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 28 ఆస్పత్రుల్లో అవకతవకలు బయటపడితే ఖమ్మం లోనే ఇవి 10 ఉన్నాయి.




| అక్రమాలతో సీజ్ అయిన ఆస్పత్రులు ఇవీ | | |
|---|---|---|
| | శ్రీ శ్రీకరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ | శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ |
| | గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ | వైష్ణవి హాస్పిటల్ |
| | డా. జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్ | సుజాత హాస్పిటల్ |
| | శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ | కొత్త అమృత హాస్పిటల్ |
| | | ఆరెంజ్ హాస్పిటల్ |

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి



**సత్తుపల్లి:మహా:** అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సత్తుపల్లి పట్టణ శివారు లో సింగరేణి కాలరీస్ సంస్థ పెట్రోల్ బంకు వద్ద ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన, ప్రమాదాల పై విన్యాసాలు నిర్వహించి నివారణ చర్యలు వివరించారు. ప్రమాదాల నివారణపై పోస్టర్ ఆవిష్కరించారు. సింగరేణి ఓసి లో ఎలక్ట్రికల్ అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఉపయోగించే సి ఓటు ఉపయోగించే విధానాన్ని వివరించారు. సింగరేణిలో భారీ వాహనాలు ఉన్నందున ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలు ఉన్నందున అప్రమతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎం వెంకటేశ్వర్లు డ్రైవర్ ఎస్ కే కాజా ఫైర్ మాన్లు కే బాబురావు ,వి సతీష్ ,ఎం సతీష్ , సింగరేణి సంస్థ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఇంట్లో వంట చేస్తుండగా అగ్ని ప్రమాదం



**సత్తుపల్లి:మహా:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం వేంసూరు రోడ్డు నందు ఓ అపార్ట్మెంట్ ఫ్లాట్ శుక్రవారం కిచెన్ లో వంట చేస్తుండగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.సత్తుపల్లి అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి పట్టణం సిఎస్ ఐ చర్చ్ ఎదురుగా అపార్ట్మెం ట్లో నివాసముంటున్న అలవాల ప్రశాంత్ ,భార్య కిచెన్లో వంట చేస్తుండగా గ్యాస్ పొయ్యి నుంచి గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు గమనించి సత్తుపల్లి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే కిచెన్ లో ఉన్న కబోర్డ్స్, ఫ్రిడ్జ్ ,వాటర్ ఫిల్టర్ వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ 3. లక్షల మేర ఆస్తి నష్టం సంభవించి ఉంటదని అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదంతో అపార్ట్మెంట్లో ఉన్న 4. ఫ్లోర్లో నివాసముంటున్న ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు. మంటలు అదుపులోకి రావడంతో ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని అపార్ట్మెంట్ ప్రజలు పేర్కొన్నారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం



**చర్ల, మహా:** ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంజెపర్తి మట్టి రోడ్డుపై మావోయిస్టులు అమర్చిన 02 బీర్ బాటిళ్లలో అమర్చిన ఐ ఏ డి లను భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి.భద్రతా దళాల అప్రమత్తత మరియు నిఘా కారణంగా, మావోయిస్టుల కుట్రలను పోలీసులు భగ్నం చేశారు.

## మావోయిస్టులకు మరో షాక్



**చర్ల, మహా:** ఇటీవల ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టులు వరుసగా లొంగిపోతున్నారు. దీంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. శుక్రవారం సుక్మా జిల్లా పోలీసుల ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో రూ,40 లక్షల రివార్డులు ఉన్న మావోయిస్టులు ఉన్నారు.మావోయిస్టు రహిత గ్రామాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం యోచిస్తోంది.



# మంత్రి సార్‌కు కృతజ్ఞతలు

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మొదటి విడత డబ్బులు విడుదల.. ఇంచార్జ్ ని సన్మానించిన లబ్ధిదారులు

**కూసుమంచి, ఏప్రిల్ 18, మహా:** ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాటను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, నిర్మాణం చేసిన కొద్ది రోజులకే మొదటి విడత డబ్బులు విడుదల చేసిన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కూసుమంచి మండలం ధర్మతండాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 16మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేశారు. ఈ మేరకు లబ్ధిదారులు లెంటల్ లేవల్ ఇండ్లు నిర్మాణం చేయగా వారందరికి బుధవారం మొదటి విడత రూ.1లక్ష చొప్పున విడుదల చేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణం పూర్తి కాకుండానే మొదటి విడత డబ్బులు విడుదల చేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వమని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు మొదటి విడత డబ్బులను సమయానుకులంగా విడుదల చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ధర్మతండా గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు అకౌంట్లలో జమకావడంతో ఆ లబ్ధిదారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సేట్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గ్రామస్తులు భద్రు నాయక్, సురేష్ నాయక్, సురభి నాయక్, నాగేశ్వరావు నాయక్, బానోత్ కళావతి, తారాచంద్, కుమార్ పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి



**కూసుమంచి, ఏప్రిల్ 18, మహా:** రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కూసుమంచి మండల ముస్లిం సమాజం శుక్రవారం మండల కేంద్రమైన కూసుమంచిలో భారీ ప్రదర్శన, మాన వహారాన్ని నిర్వహించారు. రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని వక్ఫ్ ముస్లింల హక్కు ఇతరులకు లేదు దీనిపై హక్కు అని వక్ఫ్ అల్లాహ్ ఆస్తి – దీని పరిరక్షకులు ముస్లింలేనని నినదీస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నందు మానవహారాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముస్లిం మైనారిటీ నాయకులు మౌలానా తల్హారాషిద్, మహమ్మద్ ఆసీఫ్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగపరంగా ముస్లింలకున్న మత స్వేచ్ఛను హరిస్తూ వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయాలనే ఉద్దేశంతో మరియు వక్ఫ్ ఆస్తులపై ముస్లిమేతరుల ఆధిపత్యానికి తెరలేపి ముస్లిం సమాజాన్ని కించపరిచే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, అలాగే తన అనుయాయుల ఆధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులకు చట్టబద్ధత కల్పించాలనే ఒక దురుద్దేశంతో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగదని అన్నారు. ఈ కార్యక్రమం నందు మండల ముస్లిం సోదరులు, ముస్లిం పర్సనల్ లా బోర్డు బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ అక్రమ్, మత పెద్దలు అబ్దుల్ రహీం పాల్గొన్నారు

03
FOLLOW: @ANNTELUGU
19-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రెచ్చిపోతున్న ఇసుకాసుర్లు

## అయితే తెలంగాణ లేకపోతే ఆంధ్రా నుంచి ఇసుక అక్రమ రవాణా

### జోరుగా అక్రమ ఇసుక తోలకాలు

### కూపన్లు మంజూరు చేస్తున్న ఆగని ఇసుక దందా

### కూపన్లు ఉంటే తెలంగాణ నుంచి లేకపోతే ఆంధ్రా నుంచి

**ముదిగొండ ఏప్రిల్ 18 మహా:** మండలంలో ఇసుకసురులు రెచ్చిపోతున్నారు అయితే తెలంగాణ నుంచి లేకపోతే ఆంధ్రా నుంచి తగ్గేదే లేదంటూ అక్రమ రవాణా చేపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని గంధసిరి పెద్దమండవ శివార్లలో మున్నేరు ఇసుక ర్యాంపును ఏర్పాటు చేశారు. సుమారు ఐదు సంవత్సరాలు తర్వాత ఇటీవల ఇక్కడి నుంచి ఇసుక తోలటానికి కోపంలో మంజూరు చేస్తున్నారు. రూ 1500 చెల్లించి ఇసుక కావాల్సిన వారు కూపన్ తీసుకోవాల్సి ఉంటుంది. రెవెన్యూ శాఖ వారు మంజూరు చేసిన ఇసుక కోపన్ను ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించి వేబిల్ ఇవ్వాల్సి ఉంటుంది. సెలవు రోజుల్లో కూపన్ మంజూరు చేయరు. చాన్నాళ్లుగా అక్రమ రవాణాకు పాల్పడినవారు నాకు ఆదివారం ఏంటి సెలవు ఏంటి మమ్మల్ని ఆపేది ఎవరు? అన్నట్లు రెచ్చిపోయి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఒక కూపన్ తీసుకొని దానిమీద రెండు మూడు ట్రిప్పులు వేయడం దగ్గర నుంచి అసలు కూపన్ లేకుండానే ఇసుక తోలుతున్నారు. ఉదయం 10 గంటల తర్వాత నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కూపన్లు వేబిల్లులు మంజూరు చేస్తారు. కానీ అర్ధరాత్రి సమయంలో తెల్లవారుజామున రైరైమంటూ ట్రాక్టర్లను పరిగెత్తిస్తున్నారు. ఇదిలా ఉంటే గత కొద్ది





రోజులుగా పెద్దమండవ గంధసిరి గ్రామాల ఇసుక ర్యాంపుల వద్ద గేట్లను ఏర్పాటు చేసి సెలవు రోజుల్లో గేట్లు వేసేస్తున్నారు. దీంతో అక్రమార్కులు పెద్దమండవ గ్రామానికి పక్కనే ఆనుకొని ఉన్న మల్కాపురం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. మల్కాపురం గ్రామం వాళ్ళు ఇసుక లోడ్ చేసి తెలంగాణ వాళ్లకు పెద్దమండవ నుంచి మల్కాపురం వెళ్లే దారిలో ట్రాక్టర్ ట్రక్కుల మార్పిడి చేసుకొని దర్జాగా తెలంగాణలోకి వచ్చి ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారు. ఎవరైనా ఆపితే తెలంగాణలో కూపన్ తీసుకున్నట్టు చూపించి తప్పించుకుంటున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా జోరుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవిన్యూ పోలీస్ శాఖ వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. కూపన్లు ఏ సమయంలో మంజూరు చేస్తారు ఎప్పుడెప్పుడు ట్రాక్టర్లు వెళతాయి తెలిసినా కూడా అర్ధరాత్రి వేళల్లో ట్రాక్టర్లు వెళ్లిన నివరించడం లేదు. కూపన్లు మంజూరు చేస్తున్నారనే కానీ వాటిని పర్యవేక్షించే నాధుడే లేకుండా పోయాడు. ఏ శాఖ అధికారులు కూడా కోపంలో దుర్వినియోగం చేస్తున్నారేమో అనే కోణంలో పర్యవేక్షించటం లేదు. దీంతో అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా జరక్కుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని ఆంధ్ర నుంచి ఇసుక తెలంగాణలోకి రాకుండా చూడాలి

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ముదిగొండ ఏప్రిల్ 18 మహా:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పలు చర్చిలలో క్రిస్టియన్ సంఘాల పాస్టర్స్,సంఘస్తులు గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏసుక్రీస్తు దీక్ష పరులు, సంఘస్తులు ముదిగొండ నుండి వెంకటాపురం ఆరోగ్య మాత దేవాలయం వరకు ఏసుక్రీస్తు శిలువ మోస్తూ ర్యాలీ నిర్వహించారు. పగ, హింస, స్వార్ధంతో నిండిన సమాజంలో ప్రేమ,సేవా భావాన్ని నింపటం కోసం సిలువ ఎక్కిన ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకున్నారు. ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన శాంతి దూత ఏసుక్రీస్తు మరణం మర్చిపోలేనిదని బాణాపురం చర్చ్ విచారణ రేవ,ఫాదర్ అరుల్ ప్రకాష్ తెలిపారు. ఈకార్యక్రమంలో పమ్మి,వనంవారికిష్టాపురం పంతుళ్ళు ఆర్ యోహాను,కొండ ప్రకాష్,దీక్ష పరులు ఆవుల సతీష్,కొండ పవన్,పంబ కొండలరావు,క్రిస్టియన్ సోదరులు తోటమల్ల భరత్,బాలస్వామి, సంఘస్తులు పాల్గొన్నారు.



### ఘనంగా జలగం వెంకటరావు

# జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 18, మహా:** అశ్వారావుపేట మండల కేంద్రంలో జలగం యువసేన ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు జలగం వెంకటరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడైన వెంకటరావు జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక అమ్మ సేవాసదనంలో వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జలగం యువసేన అశ్వారావుపేట బాధ్యులు చిక్కం గోపాలకృష్ణ మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జలగం కుటుంబం అందిస్తున్న సేవలు అపూర్వమైనవని ప్రశంసించారు. తరం తరంగా కొనసాగుతున్న ఈ సేవలు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు కోటగిరి మోహన్ రావు, ఫకీర్, నాయుడు శ్రీను, మూర్తి, రాజు, సాత్విక్, భార్గవ్‌లు పాల్గొన్నారు. అలాగే బీజేపీ మండల నాయకులు మెట్ట వెంకటేష్, ఎస్వీటి కొండ, రాయుడు ఆంజనేయులు, పమిడి లక్ష్మణరావు తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కును అందించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మహా:** పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ జివిఆర్ ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో భాగంగా పినపాక మండలానికి చెందిన వికలాంగురాలు కొప్పుల స్వరూపకి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. కార్యక్రమానికి పినపాక ఎమ్మార్వో అద్దంకి నరేష్,ఎంపిడివో, మాజీ ప్రజా ప్రతినిధులు,పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కారేపల్లి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**కారేపల్లి, మహా:** మాన వాలిని ఉద్ధరించేందుకు భూమిపై అవతరించి సర్వ మానవాళి కోసం రక్తం చిందించిన మానవతా మూర్తి ఏసుక్రీస్తు అని ఫాదర్ వినయ్ చర్చి అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపం లోని (ఆర్ సి ఎమ్) రోమన్ క్యాథలిక్ దేవాలయంలో పాస్టర్ రెవరెండ్ వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా కారేపల్లి పరిధిలోని పలు గ్రామాల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది. గుడ్ ఫ్రైడే సంధర్భంగా కారేపల్లి విచారణ పరిధిలోని విశ్వాసులు దేవాలయం నుండి పెట్రోల్ బంక్ సెంటర్,నిర్మల స్కూల్, సినిమహల్,బస్టాండ్ సెంటర్ మీదుగా ప్రధాన వీధులలో దేవాలయం వరకు శిలువమార్గం చేస్తూ పాదయాత్రగా వెళ్లారు. ఈ సిలువ మార్గం అనంతరం చర్చ్ లో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహొదరి, సహొదరులకు దైవ సందేశాన్ని వివరించారు. సందర్భంగా ఫాదర్ వినయ్ మాట్లాడుతూ జనావళిని ఉద్ధరించేందుకు భూమిపై అవతరించి సర్వ మానవాళి కోసం రక్తం చిందించిన మానవతా మూర్తి ఏసుక్రీస్తు అని, క్రైస్తవ విశ్వాసం ప్రకారం సమాజంలో నెలకొన్న చెడును తొలగించడానికి తన జీవితాన్ని యేసు క్రీస్తు త్యాగం చేశాడు. ఆ త్యాగాలను మననం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలతో యేసుక్రీస్తుపై విశ్వాసం ప్రకటించేందుకు క్రైస్తవులు సిద్ధమయ్యారని, క్షమ, కరుణకు ప్రతిరూపంగా నిలిచిన యేసు క్రీస్తు.. లోకంలో పాపులను పరిశుద్ధులను చేసే క్రమంలో సిలువపై రక్తం చిందించిన దైవ కుమారుడిగా మరణించి కూడా పునరుత్థానుడై లేచిన సంఘటన ప్రపంచ చరిత్రలో మరెక్కడా కనిపించదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపదేషులు కె. ప్రసాద్,వీరభద్రం, బానోతు బాలు నాయక్, అనిత,సునీత,సుజాత, నిర్మల సిస్టర్స్, సంగస్తులు, నాగభూషణం, రతయ్య, కుమార్, శ్రీను, ప్రేమ కుమార్, డేవిడ్,రవి,కె. రవి తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో వక్ఫ్ బోర్డు చట్టానికి వ్యతిరేకంగా నిరసన

**వైరా - మహా:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో వక్ఫ్ బోర్డు చట్టానికి వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీలు, అఖిలపక్ష నేతలు నల్ల బ్యాడ్జీలు, జెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ, "కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకురావడమే కాదు, ముస్లిం మైనార్టీల ఆస్తులను లూటీ చేసేందుకు వక్ఫ్ చట్టం తీసుకువచ్చింది. దీనిని వెంటనే రద్దు చేయాలి. లేకపోతే ఉద్యమాలు ముదురతాయి" అని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్ నేతలు బొర్ర రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు భూక్య వీరభద్రం, సిపిఐ నేతలు ఎర్రా బాబు, బిఆర్ఎస్ నాయకుడు మద్దెల రవి, సిపిఐఎంఎల్ మాస్ లైన్ నేతలు కంకణాల అర్జున్ రావు, కట్ల సంతోష్, ముస్లిం మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.





# దేశం తెలంగాణా వైపు చూస్తోంది

**భూ భారతి చట్టంతో రైతులకు మేలు**

**ప్రజాపాలనలో అందరికీ న్యాయం**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు,మహా:** పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , భద్రాచలం ఆర్డీవో దామోదర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజున భూభారతి అవగాహన సదస్సును రైతుల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ చెప్పిన సూచనలు రైతులకి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం వలన అనేక మంది రైతులు ఇబ్బంది పాలయ్యారని రైతుల సమస్యలు పరిష్కరించుకోవడానికి మనం చక్కటి భూభారతి చట్టాన్ని ఆవిష్కరించామని రైతులు వారి భూమిని నమ్ముకొని భూమి వల్ల ఇబ్బందులు పడుతున్న వాళ్ళకి ఈ భూభారతి చట్టం వరంలాగా మారుతుందని ఈ చట్టాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. భూ సమస్యలతోబాధప డుతున్నటువంటి ప్రతి రైతుకి కూడా ఈ భూభారతి చట్టం వారి అనుకూలమైనటువంటి చట్టమన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన చట్టం కాబట్టి ఇది అన్ని విధాలుగా ప్రభుత్వం ఆలోచించి మేధావుల ఆలోచనలతో వారి సూచనలు తీసుకొని అన్ని వర్గాల వారి దరఖాస్తులు తీసుకొని అన్ని రకాలుగా పరిశీలించి ఈ భూభారతి చట్టాన్ని ప్రారంభించారని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఆనందంగా ఉందిఅని దీన్ని రైతాంగం భూమిని నమ్ముకున్నటువంటి ప్రజలందరూ కూడా ఈ చట్టం ద్వారా వారి యొక్క సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి ఒక చక్కటి వేదిక భూభారతి చట్టం ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం పినపాక మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన 42 కుటుంబాలు పోడు భూముల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ , ఎమ్మెల్యే పాయం వినతి పత్రాలు అందజేశారు,అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కరకగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అగ్రికల్చర్ ఏ డి ఓ తాతారావు, పినపాక ఎమ్మార్వో నరేష్ ,ఎం పి డి ఓ, ప్రభుత్వ అధికారులు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

**అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత**

**చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి**

**అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం**



**ఖమ్మం - మహా:** మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు-పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డి ఆర్ డీ ఎ పి డి పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాల న్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు.

## చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు,-పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డీ ఓ సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సమీక్ష సమావేశం

**దమ్మపేట ,ఏప్రిల్ 18 మహా :** మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై నేడు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ వట్టి వెంకట్రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1గంటకు జరిగే సమావేశానికి నియోజక వర్గంలోని ఐదు మండలాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు , పంచాయతీ ప్రత్యేకాధికారులు ,కార్యదర్శులు ,గ్రామశాఖ పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు.

# ఏజెన్సీ చట్టాలకు తూట్లు

**వెంకటాపురం మహా:** ఏజెన్సీ ప్రాంత చట్టాలు, నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్, భూదందాలు పెచ్చు మీరిపోతున్నా అధికారులు సెటిల్మెంట్లు చేసుకొని జేబులు నింపుకుంటున్నారని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మండిపడ్డారు. గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం చర్ల మండల జీఎస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం వెంకటాపురంలో నిర్వహించగా ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురంలో ఎల్.టి.ఆర్ 1/70 కళ్లు గప్పేందుకు, గిరిజనేతరులు, ధనికవర్గాలు ప్రభుత్వ భూములను కోట్లాది రూపాయలతో కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపార దందా సాగిస్తున్న తీరు చర్చనీయాంశమైందన్నారు. మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, గిరిజనే తరులు రియల్ ఎస్టేట్ దందా యథేచ్ఛగా కొనసాగిస్తూ భారీ ఎత్తున భవన సముదాయాలు నిర్మిస్తున్నా, అధికార యంత్రాం గం మాత్రం మొక్కుబడి చర్యలకే పరిమితమవుతున్నాయని ఏజెన్సీ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు చేతివాటానికి అలవాటు పడి ఏజెన్సీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శులు సైతం అనుమతులు లేని భవనాలకు నోటీసులకు ఇవ్వడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని పూనెం ప్రతాప్ అన్నారు. రెవిన్యూ అధికారులు ఎల్.టి.ఆర్ 1/70 చట్టాలను ఆదివాసుల పైనే ప్రయోగిస్తూ గిరిజనేతరుకు వెసులు బాటు కల్పిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు పూర్తిస్థాయి లో విచారణ జరిపి గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అవుతోందని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇర్ప అరుణ్ కుమార్, కోరం బన్నీ, పూనెం రవి కిరణ్, ఇర్పా అశోక్, సాయి పాల్గొన్నారు.



# ఘనంగా కొండకోడిమలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**వైరా - మహా:** వైరా మండలం కొండకోడిమ గ్రామంలోని కల్వరి గుట్టపై గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. వేలాదిమంది భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, ఏసు ప్రభువు తన పరివారంతో కల్వరి కొండపై చేరిన సంఘటనను కన్నులకట్టినట్లు ప్రదర్శిస్తూ, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసు ప్రభువు మానవాళి కోసం పాపములను మోసి తన ప్రాణాలను అర్పించిన గొప్పతనాన్ని తెలియజేశారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాదయాత్రగా ర్యాలీగా చేరి, ప్రార్థనలు, కీర్తనలతో గుడ్ ఫ్రైడే వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో జాకబ్ స్కూల్ నిర్వాహకులు ఫాదర్ వరప్రసాద్, బ్రదర్ మాత్యూ ప్రార్థనల్ని నడిపించారు. సంఘ పెద్దలు ముత్తమాల ప్రసాద్, మాచర్ల రమేష్, దారా జాకోబు తదితరులు భక్తులకోసం ఏర్పాట్లు చేపట్టారు. అధ్యక్షత వహించిన మాజీ సర్పంచ్ ధారా వెంకట్, అతిథులుగా దాసరి దానేలు, దంతిబోయిన శ్రీను, కొప్పుల వెంకటేశ్వరరావు, దారా స్టాలిన్, బండికోలు జగదీష్, మోచర్ల సాయి తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

## వర్ష సూచనతో పంట రక్షణకు కొత్త పరిష్కారం



**ఖమ్మం - మహా:** పంట నష్టాలను నివారించేందుకు, రైతులకు వాతావరణ సమాచారాన్ని సమయానికి అందించే దిశగా సివిల్ సప్లై కమిషనర్ శ్రీయుత గౌరవనీయులు ఖచ్చితమైన వర్ష సూచనలను అందించే ఆధునిక 'వెదర్ యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ సహాయంతో, జిల్లాలోని ప్రతి పర్చేజ్ సెంటర్ వద్ద ఏ రోజు ఎప్పుడు వర్షం పడనుంది అనే వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చు. వర్షపాతం గడియల స్థాయిలో తెలియడం వల్ల, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునే అవకాశాన్ని పొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి ఖమ్మం గారు రైతులకు సూచిస్తూ"ఈ యాప్ ఉపయోగాన్ని ప్రతి రైతు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలి. వర్షాల నుంచి పంటను రక్షించుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది," అని తెలిపారు. ఇక కొనుగోలు పరిస్థితిని పరిశీలిస్తూ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఈరోజు పాలేరు మరియు తిరుమలాయపాలెం మండలాలలోని పర్చేజ్ సెంటర్లను స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వివరాల ప్రకారయిప్పటివరకు జిల్లాలో ఫైన్ రకం ధాన్యం 8646.520 మెట్రిక్ టన్నులు, కామన్ రకం ధాన్యం 1982.240 మెట్రిక్ టన్నులు, కలిపి 10628.760 మెట్రిక్ టన్నుల ధాన్యం విజయవంతంగా కొనుగోలు అయిందని తెలిపారు. ధాన్య రైతులకు ఉత్సాహాన్ని నూరిపోసే విధంగా తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న బోనస్ ప్రోత్సాహకంతో ఇప్పటివరకు రబీ సీజన్‌లో 115 మంది రైతులకు 10864.8 క్వింటాళ్ల ధాన్యం విలువగా రూ. 54,32,400.00 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు.

# కదం తొక్కిన ముస్లిం సోదరులు!

- వక్ఫు చట్టం నూతన బిల్లుపై మండిపాటు
- రద్దు చేయాలంటూ డిమాండ్
- కేంద్ర వైఖరిపై నిరసన
- భద్రాచలంలో భారీ ర్యాలీ
- నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొన్న ముస్లింలు
- న్యాయమైన డిమాండ్‌కు పలువురు మద్దతు




**మహా భద్రాచలం:** ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వక్ఫు బోర్డ్ చట్టం బిల్లు సవరణ వ్యతిరేకిస్తూ అన్ని మసీద్ కమిటీల ఆధ్వర్యంలో భద్రాచలంలో ముస్లిం సోదరులు కదం తొక్కారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చెర్ల,వెంకటాపురం, వాజేడు మండలాల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు భద్రాచలం తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ముస్లిం సోదరులు తలపెట్టిన ఈ ర్యాలీకి భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. సిపిఎం,టిఆర్ఎస్ నాయకులు కూడా తమ మద్దతు తెలిపారు. కొత్త వక్ఫ్ చట్టం సవరణపై కేంద్రం వైఖరి నశించాలని, హిందూ,ముస్లిం, క్రిస్టియన్ల ఐక్యత వర్ధిల్లాలని, సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భద్రగిరి మారు మ్రోగేల ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కూడా తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులకు వ్యతిరేక చట్టాలు తీసుకురావటం జరుగుతోందని విమర్శించారు. అందులో భాగంగానే ఎన్నో ఏళ్లుగా ఉన్న ఒక చట్టాన్ని కూడా సవరించి ఈ దేశంలో వారికున్న తొమ్మిది లక్షల ఎకరాల భూములను లాక్కునే విధంగా పార్లమెంటులో బిల్లు పాస్ చేయడం జరిగిందని, ఇది ముస్లింల చట్టాన్ని హరించే విధంగా ఉందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో అన్ని పార్టీలు కూడా ముస్లింలకు మద్దతు ఇస్తున్నాయని ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్లా షఫీ, అలీ పాషా, అజీమ్, జిందా, సుకూర్, మస్తాన్,అక్బర్, అలీమ్ ఖాన్, రహీం,జాకీర్, ఖాదర్ లతోపాటు దుమ్మగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 18 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని చెరువుమాధారం లో పాతిమా మాతా దేవాలయం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నందిగామ జానీ అనే భక్తుడు ఏసు ప్రభువు వేష ధారణ లో విశేషంగా ఆకట్టుకున్నాడు. ఏసు ప్రభువు ఆనాడు పడ్డ కష్టాలను కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమంలో విచారణ పాధర్ తొండల ఫ్రాన్సిస్, పాధర్ బొల్లికొండ జయరాజు, సంఘః పెద్దలు సూరేపల్లి వేణునాధం, నందిగామ సత్యం, సూరేపల్లి ప్రసాద్, నందిగామ రవి, గట్టిగుండ్ల రవి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.





## భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం


**నేలకొండపల్లి, ఏప్రిల్ 18 మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం అమలులోకి తీసుకొచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ అన్నారు. మండలం లోని చెరువుమాధారం, కొత్తకొత్తూరు, సదాశివాపురం గ్రామాలలో శుక్రవారం రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించారు. ఈ సభలను ఆకస్మికంగా పరిశీలించారు. దరఖాస్తు పూర్తి చేసే విధానం ను, రిజిష్టర్ నమోదు ఇతరత్రా వివరాలను హెల్ప్ డెస్క్ వద్దకు స్వయంగా పరిశీలించారు. పలు సూచనలు చేశారు. రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రైతులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సభల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం ను అమలు లోకి తీసుకొచ్చారని అన్నారు. రైతుకు భూమికి మధ్య బంధాన్ని కాపాడేలా భూ భారతి చట్టం వచ్చిందని అన్నారు. ఈ చట్టం ద్వారా



లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్వోఆర్, మార్పులు, చేర్పులు, వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రతీ ఒక్కరికి సులభంగా అర్థమయ్యేలా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. రికార్డులలో తప్పులు సవరణ కు అవకాశం ఉందని అన్నారు.పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని అన్నారు. చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని అన్నారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని అన్నారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి,ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్ వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టం లో ఉందని అన్నారు. హక్కుల రికార్డులో తప్పుల సవరణ కు, భూమి హక్కులు ఉందని అన్నారు. రికార్డులలో లేని వారు హక్కుల రికార్డులలో నమోదు చేయించుకోవటానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. చెరువుమాధారంలో 168, సదాశివాపురం లో .48, కొత్తకొత్తూరు సభలో 28 దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్ ఎం. రాజేశ్వరీ, ఆర్డీవోనర్సింహారావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, బీ.రవి, సోసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుప్పి మాంసం ఘటనలో కేసు నమోదు

- విచారణ పేరుతో నీరుగార్చే యత్నం
- లక్షల్లో చేతులు మార్పిడి...?
- ఒక్కరిపైనే కేసు నమోదు చేయడం వెనుక రహస్యమేంటి...?



దమ్మపేట రేంజర్ కరుణాకరా చారి



**దమ్మపేట ,ఏప్రిల్ 18మహా :** మండలంలో దుప్పి మాంసం స్వాధిన పరచుకున్న ఘటనలో జీడితోట యజమాని పై కేసు నమోదు చేసినట్లు అటవీశాఖాధికారి కరుణాకరాచారి తెలిపారు. ఐతే ఈ విషయంలో పలు అనుమానాలు స్పష్టం గా అర్థమవుతున్నాయి. దొంగతనం చేసిన వాడిని వదిలేసి తాళం వేసిన వారిని పట్టుకున్న చందంగా అధికారుల తీరు కనిపిస్తుంది. అసలు దుప్పి మాంసం ఎక్కడి నుండి లభించింది...? ఎవరు తీసుకు వచ్చారు...? వేటాడారా ? లేక.విద్యుత్ తీగలు అమర్చారా....? ఉచ్చు బిగించారా...? ఎంతమంది ఈ చర్యలకు పాల్పడ్డారు..? ఇదే మొదటి సారా.? గతంలో చేసారా...? ఎక్కడ నుండి వేటాడారు...? ఆయుధాలు ఎక్కడివి...? ఎవరి పేరుతో ఉన్నాయనే విచారణ ఏమీ లేకుండానే సింగిల్ వ్యక్తి పై కేసు నమోదు చేశామని చెప్పేస్తే అయిపోతుందా..? అనే అనుమానాలు పలువురి లో ఉన్నాయి. ఈ ఘటన వెనుక కొందరి నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### దుప్పిని వేటాడితే లభించే మాంసం ఎంత....?

దుప్పిని వేటాడితే దాని నుండి వచ్చే మొత్తం మాంసం ఎంత...? దాదాపుగా 15నుండి 20 కేజీల వరకు వస్తుండవచ్చునని కొందరు మాంసం ప్రియులు చర్చించుకుంటున్నారు. అటవీశాఖాధికారులకు లభ్యమైనది 3నుండి నాలుగు కేజీలు మాత్రమే అంటున్నారు. మిగతాది ఏమైనట్లు...? ఆ మాంసం తీసుకున్నదెవరు...? వారిపై చర్యలు ఏమైనాయి...? అనే ప్రశ్నలకు జవాబుదారీ ఎవరు..?

### ఎక్కడినుండి వేటాడుతూ వచ్చారు...?

సత్తుపల్లి మండలం ,బుగ్గపాడు పంచాయతీ పరిదిలో ఉన్న రేగళ్ళపాడు ,చంద్రాయపాలెం అటవీ ప్రాంతాలనుండి వేటాడుతూ ,చివరకు దమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ పరిదిలోని చెన్నువారిగూడెం లో దుప్పిని హతమార్చినట్లు కొందరు చర్చించుకోవడం , హతమార్చిన అడవి జంతువును ఒకరో ఇద్దరో పట్టుకు తీసుకురాలేరు కాబట్టి ఏదైనా వాహనాన్ని ఉపయోగించి ఉండవచ్చుననే అనుమానాలు ప్రతి ఒక్క రిలో ఉన్నాయి.

### ఆ మిగతా వారెవరు...? వాహనం ఎవరిది...?

### తప్పించే అవకాశాలు లేకపోలేదు

**ఘటనా స్థలంలో రెడ్ హ్యాండెడ్ గా అటవీ జంతువుల ను వేటాడే సమయంలో పట్టుబడిన వారికే చట్టాలలోని లుసుగులతో ప్రక్కదారి పట్టిస్తున్న రోజులివి. అటువంటిది , ఎవరో తెచ్చి పెట్టిన మాంసాన్ని అలవాటు ఉంది కాబట్టి వంట చేసుకు తింటూ పట్టబడిన వ్యక్తి పై నమోదు చేసిన కేసు ఏమేరకు తీవ్ర రూపం దాల్చుతుందో అనుమానించాల్సిన విషయమే...అందుకే అసలు బడా సొరచేపలను వదిలేందుకు , పిత్తపరిగె చేపలను పట్టుకున్నట్లు ఈ వ్యవహారం మొత్తం అర్థం అవుతోందని ప్రత్యక్షంగా చూసిన కొందరు చర్చించుకుంటున్నారు.**

### లక్షల్లో చేతులు మారినది వాస్తవమా?

**ఈ విషయాన్ని తక్కువ కేసుగా మలిచేందుకు ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని విధాలుగా స్థాయి తగ్గించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని బ్రతిమాలుతూ కొందరు బడా నేతలు ,లక్షల రూపాయల మేరకు బల్లక్రింద చేతులు మారినట్లు వచ్చిన ఆరోపణల విషయమై వివరణ కోరగా అందుకు సమాదానంగా రేంజర్ బదులిస్తూ తన పై అధికారులకు తనపై నమ్మకం ఉందని ,ఎవరెన్ని ఆరోపణలు చేసినా ఇబ్బంది పడేదే లేదన్నారు. ఈ కేసులో ఎవరెవరు ఉన్నారనే విషయంలో పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ,ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.**

వేటాడాలన్నా...లేక జంతువుల ను విల్లంబులవంటి ఆయుధాలతో హతమార్చాలన్నా ఒకరిద్దరితో జరిగే పనికాదు.కాబట్టి ఇద్దరు కంటే ఎక్కువ మంది దోషులు ఘటనా ప్రదేశంలో ఉండి ఉండాలి. తప్పనిసరిగా వాహనం కూడా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఐటిడిఎ షెడ్లను ఆదివాసీల కు కేటాయించండి

**దమ్మపేట ,ఏప్రిల్ 18 మహా :** మండల కేంద్రంలో అతి విలువైన పంచాయతీ స్థలంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలు చేస్తామనడం పంచాయతీ అధికారులకు సబబుకాదని రాష్ట్ర ఆదివాసీ నాయకులు కారం శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాకుండా ఆక్రమణ దారుల చేతిలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన ఐటిడిఎ షెడ్లను తొలగించి వాటి స్థానంలో గిరిజన కమ్యునిటీ హాల్ నిర్మాణం , ప్రజలకు నిత్యం అవసరమైన గ్రంథాలయం, వివిద పనులపై మండల కార్యాల యాలకు వచ్చే ప్రజలకు అవసరమైన విశ్రాంతి భవన సముదా యాలు ,అవసరమైతే ప్రధాన రహదారికి లోపలగా ఉన్న స్థలంలో పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ స్థలంలో టాయిలెట్స్ నిర్మిస్తే మహిళలను అవమానించినట్లే కదా అన్నారు. ప్రధాన రహదారి కి దగ్గరగా ఉన్న పంచాయతీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ లు ఏర్పాట్లు చేయారని గతంలో ఓ.దినపత్రిక ప్రత్యేక కధనం వ్రాసిన సంగతిని గురు చేసుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వ భూములపైనా ,ప్రభుత్వ ఆస్తులపైనా ,ప్రభుత్వ నిర్మాణా లపైనా పూర్తిగా ఆదివాసీలకే సర్వ హక్కులు ఉంటాయని హెచ్చరించారు.

## కుల గణన అడ్డుకోవడానికే సోనియా, రాహుల్‌పై అక్రమ కేసులు



**మహా భద్రాచలం:** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్‌లో చేర్చడాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,దేశంలో కులగణన అడ్డుకోవడానికే సోనియా, రాహుల్ పై అక్రమ కేసులు పెట్టారాని ఆరోపించారు.రాహుల్ ని చూసి ప్రధాని మోడీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భయపడుతున్నదని, దేశవ్యాప్తంగా ఈవీఎం మిషన్లు కాదు, బ్యాలెట్ పేపర్ కావాలన్న ఏఐసీసీ ప్లీనరీ నిర్ణయాన్ని బిజెపి జీర్ణించుకోలేక పోతుందని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలే కాంగ్రెస్ ను గెలిపించుకుంటారని, దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. భారతదేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,భారత దేశంలోని అన్ని మతాలను ఏకం చేస్తూ నడవాలన్న కాంగ్రెస్ అభీష్టాన్ని తిరగరాస్తు ముస్లిం సోదరులకు అన్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టడాన్ని తిరస్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో తీర్మానం చేయడం పట్ల భయభ్రాంతులకు గురై కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మీద కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.

## పెద్దగొల్లగా నారాయణ



**నెలకొండపల్లి, ఏప్రిల్ 18 మహా:** మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో పెద్ద గొల్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం గ్రామం లోని కనకబండి సీతారాములు ఇంటి వద్ద యాదవ్ సంఘం మీటింగ్ ను సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత పెద్ద గొల్లగా నేను వుంటా అంటూ కొంతమంది ముందుకు రాగా యాదవ్ సంఘం పెద్దలు అందరూ మాట్లాడి బాలిన చిన్న నారాయణ? ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను అమలు చేసుకొని ఆమోదించారు. ఈ సమావేశంలో గొర్రెల పెంపకం దారుల సంఘ అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, కార్యదర్శి నూక వేంకటేశ్వరరావు, యాదవ్ సంఘం అధ్యక్షుడు కనకబండి రమేష్, బోల్లం సత్యనారాయణ, కనకబండి కనక నాగరాజు, బుర్ర నాగభూషణం,పోదిల లచ్చలు, నూక నాగయ్య, మల్లెబోయిన శ్రీనివాస్ రావు, కృష్ణంరాజు, కోటయ్య,చల్లా నాగరాజు మల్లేబోయన సైదులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు,మహా:** బీలంక మల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన గనిబోయిన పార్వతి, పాయం హేమ లత,పాయం నరసమ్మ, పాయం అలివేలు, పోలోజు అశ్విని దుగ్గం వీరమ్మ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.బేస్ మెట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు శివ సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారి అలసత్వం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 18 ( మహా):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ముఖ్యమంత్రి మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి ఆదేశాలు మేరకు, జనవరి 26 నుండి అమలు ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే. పైలెట్ గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి, వారికి స్వంత స్థలం ఉంటే వారికి మంజూరు చేయడం జరిగింది. ఇలాంటి లబ్ధిదారులకు ముందుగా పంచాయతీ కార్యదర్శి /వర్క్ ఇన్స్పెక్టర్ మార్క్ అవుట్ ఇచ్చిన తరువాత, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి చేసిన తరువాత, పంచాయతీ కార్యదర్శి/సిబ్బంది , తన లాగిన్లో ఫోటో కాప్చర్ చేసి అన్లైలో అప్లోడ్ చేస్తారు. కానీ భద్రాచలం గ్రామ పంచాయతీ లో ఓ అధికారి సరిఅయిన విచారణ చేయకుండా, బేస్మెంట్ లెవెల్ లేని లబ్ధిదారులకు ఆన్లైన్లో అప్లోడ్ చేసాడని, ఆధునిక సాంకేతిక విచారణలో తెలిసింది, ఈ కారణంగా పూసా జగదీష్ అనే వ్యక్తిని విధుల నుండి తొలగించడం జరిగిందని, జిల్లాలో ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని, అందరు అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు, ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు.

## పక్కా ఇళ్లు లేవు, పారిశుధ్యం కానరాదు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం విశ్వనాధపల్లి, ఎర్రబోడు, మాధారం గ్రామాల్లో ప్రభుత్వం పక్కా ఇండ్లు లేవని, పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్యం అధ్వనంగా ఉందని అయా గ్రామాల ప్రజలు వాపోయారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమస్యల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వనాధపల్లిలో డబల్ ఇండ్ల కాలనీ రహదారి అధ్వనంగా ఉందని వర్షం వస్తే దారిపై నడవ లేక జారీ పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి క్రాస్ రోడ్ నుండి విశ్వనాధపల్లి ప్రధాన రహదారిపై నిత్యం ప్రయాణిస్తుంటారని ఆ దారి వెంట వీధి ల్కెట్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ పథకాలు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, చాలా మందికి అమలు కాలేదని, కూలీలకు ఇందిరమ్మ భరోసా ఇవ్వలేదని తెలిపారు. ఎర్రబోడులో గత 12 ఏండ్లుగా ఒక్క పక్కా ఇళ్లు మంజూరు కాలేదని గ్రామస్తులు తెలిపారు. పూరి గుడెసెలు, రేకుల షెడ్డుల్లో బిక్కుబిక్కు మంటూ జీవన సాగిస్తున్న సర్వే బృందానికి తెలిపారు. గ్రామపంచాయతీ భవనం మధ్యలోనే ఆగిపోయింది, అంతర్గత రోడ్లు, సైడు కాలువ సమస్య లపై సర్వే బృందానికి తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 22 మండలకార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య లు తెలిపారు. ఈ సర్వేలో వల్లభినేని మురళి, గుర్రం వెంకటేశ్వర్లు, తుమ్మోజు రాంమ్మూర్తి, కాటేపల్లి నవీన్, షేక్ సైదులు, సురబి కొండలు, మేస్త్రీ సైదులు, ఇమ్మడి నర్సయ్య, గుగ్గిళ్ల వెంకన్న, వడ్డే రవికుమార్, పూనెం బాబు, కాటేపల్లి సామ్రాట్, పొట్లకాయల రమేష్, భూతం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ మానవహారం

**కారేపల్లి, మహా :** వక్ఫ్ చట్టానికి సవరణలను వ్యతిరేకిస్తూ కారేపల్లిలో ముస్లింలు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కారేపల్లిలోని జామేమసీదులో శుక్రవారం ప్రార్ధనలు అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించిన ముస్లింలు మానహారంగా నిల్చోని వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నినదించారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ముస్లిం ధార్మిక ఆస్తులను సంరక్షించే సంస్థ వక్ఫ్ బోర్డులో ముస్లింమేతర వ్యక్తుల పెత్తనంను అనుమతి సహేతుకం కాదన్నారు. వక్ఫ్ అస్తులను ప్రభుత్వ భూములుగా చూపే కుట్రలో భాగమే కేంద్రం అమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు అని విమర్శించారు. ముస్లిం, ఇతర మతాల మధ్య తీవ్ర ఆగాథం నెలకొల్పటానికి చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరు గమనించి సామరస్యంతో మెలగాలని కోరారు. ఈకార్యక్రమంలో జామేమసీదు అధ్యక్షులు షేక్ మున్నీరుద్దీన్, నాయకులు ఎండీ.యాకూబ్అలీ, ఎస్కె.బందేలి, షేక్ షంషుద్దీన్, షేక్ షఫీ, ఎండీ.హనీఫ్, అబ్దుల్మతీన్, మజీద్పాషా(షేర్), జావీద్, ఫారుక్, ముజామిల్, తాజుద్దీన్, సయ్యద్ చంద్పాషా, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# ౫౦౦ కేజీల గంజాయి పట్టివేత



**అశ్వారావుపేట, ఏప్రిల్ 18, మహా:** అశ్వారావుపేట వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు ప్రాంతంలో భారీగా గంజాయి పట్టుబడింది. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు తరలించ బడుతున్న సుమారు 500 కిలోల గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ అధికారులు ముందస్తు సమాచారంతో అశ్వారావుపేట చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో పట్టుకున్నారు. మహారాష్ట్రకు చెందిన 1188 నంబర్ గల లారీ ద్వారా గంజాయిని తరలిస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించడముతోపాటు లారీని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన నార్కోటిక్ అధికారులు, అశ్వారావుపేట పోలీసులు సంయుక్తంగా పాల్గొన్నారు. పూర్తి వివరాలు అధికారికంగా తెలియాల్సి ఉంది.

# ఖమ్మంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**ఖమ్మం - మహా:** ఖమ్మం నియోజకవర్గంలోని 39వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మాడూరి ప్రసాద్ ఆధ్వర్యంలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు సాదు రమేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు దొబ్బెల సౌజన్య, మేయర్ పూను కోల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజలకు చేరువ చేయాలని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా ఉన్న మహాత్మాగాంధీ, అంబేద్కర్, కాంగ్రెస్ నాయకుల త్యాగాలను




గుర్తుచేస్తూ యువతకు రాజ్యాంగంపై అవగాహన పెంపొందించే కార్యక్రమంగా ఈ యాత్రని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ పాలనలో రాజ్యాంగ విలువలు నీరుగారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులగణన చేపట్టడం, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం వంటి నిర్ణయాలతో తెలంగాణ కాంగ్రెస్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని కార్యకర్తలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్.కె జానీ మియా, హిమాం, వసీం, మహిళా నాయకురాలు ఊరుకొండ చంద్రికతో పాటు పలువురు మహిళా, యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు



- హర్షణీయంసిఎంఆర్ఎఫ్ మంజూరీపై ప్రభుత్వం పునసమీక్షించాలి
- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 256 మందికిరూ.1.56కోట్ల విలువ చేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**భద్రాద్రి కొత్తగూడెం, (మహా):** అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యంచేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్దిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలని కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తుదారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం నుంచి అర్థక సాయంపొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపుల గుట్టు తెలపండి

- రెవిన్యూ అధికారులు నిజాలు తేల్చాలి
- ఉపాధి అవకాశాలు కోల్పోతున్న ఆదివాసీలు
- జిల్లా కలెక్టర్ స్పందించాలి
- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరపరాజు

**చర్ల, మహా:** చర్ల మండలంలో ఆదివాసీ సొసైటీ ఇసుక రీచ్ లు గుట్టుగా మొదలు పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో ఉన్నతాధికారులు నిజాలు నిగ్గు తేల్చాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అసలు చర్ల మండలంలో ఎన్ని ర్యాంపులు మంజూరు అయ్యాయని.. వాటి గురించి విధివిధానాలు రెవిన్యూ అధికారులకు తెలియకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఓ వైపు సొసైటీ ఇసుక రీచ్ లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చెపుతున్న అధికారులు మరోవైపు బడాబాబులకు సొసైటీ ర్యాంపుల్లో రెడ్ కార్పెట్ పరచడం ఏంటని మండిపడ్డారు. ఇప్పటికే డీ సిల్టింగ్ పేరిట డైరెక్ట్ లోడింగ్ అంటూ ఆదివాసీ ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని,మళ్ళీ అదే పంథాలో సొసైటీ ఇసుక ర్యాంపులు నడుపుతున్నారని ఆరోపించారు.ఇందుకు సాక్ష్యం సొసైటీ ర్యాంపులు గుట్టుగా మొదలు పెట్టడమే అన్నారు.ఆయా గ్రామాల్లో సొసైటీ ర్యాంపు ఉన్నట్లు సదరు గ్రామ ప్రజలకే తెలియని పరిస్థితులు దాపురించాయన్నారు.తమ గ్రామాల్లో ర్యాంపా ఎక్కడిది అంటూ అమాయక ఆదివాసీ ప్రజలు ఆశ్చర్య పోతుంటే మరోవైపు బడాబాబులు ఏకంగా గోదావరిలో తవ్వకాలు మొదలు పెడుతున్నారని మండిపడ్డారు. ఇసుక ర్యాంప్ ల పేరిట ఆదివాసీ చట్టాలను కాలరాస్తున్నారని ఈ విషయాన్ని ఆదివాసీ సమాజం గమనించాలని కోరారు.తమకు అనుకూలంగా ఉన్న అమాయక ఆదివాసీ ప్రజలతో సంతకాలు పెట్టించుకుని పీసా చట్టాలను పాతర వేయడమేంటని ప్రశ్నించారు..తూతూమంత్రపు గ్రామసభలు నిర్వహించి ఆదివాసీ ప్రజల నడుమ గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.ఏజెన్సీ చట్టాలను కాలరాస్తూ ఎంచక్కా కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపించారు.



## కాంగ్రెస్ ప్రజా పాలన అంటే తమ నాయకులకు ర్యాంపులు కట్టబెట్టడమా

నాడు బిఆర్ఎస్ పార్టీ ఏ విధంగా ర్యాంపులను తమ నాయకులకు కట్టబెట్టి అక్రమాలు చేసి అధికారం కోల్పోయిందో నేడు కాంగ్రెస్ పార్టీ అదే చేస్తోందని ఆరోపించారు.ఇసుక మాఫియా పై ఉక్కుపాదం, ఇసుక అక్రమాలు కట్టడి అంటూ హడావుడి చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ఎందుకు సైలెంట్ గా ఉందని ప్రశ్నించారు.మొన్నటి వరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్ల మండలంలో హడావుడి చేసిన జిల్లా అధికారులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.తమ తమ నాయకులతో ఇసుక అక్రమాలకు తెరలేపి అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పడుతుందన్నారు.ఇప్పటికైనా చర్ల మండలంలో సొసైటీ ర్యాంపుల లెక్కలు తేల్చి ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు, అలాగే లేని యెడల ఆదివాసీ ప్రజలను కూడగట్టి ఆందోళనలు చేపడతామన్నారు.

# కొంత ఆర్థిక నగదు సాయం చేసిన గౌసుద్దీన్

**కారేపల్లి, మహా:** సింగరేణి గ్రామపంచాయతీ మండల కేంద్రం మజీద్ బజార్ చెందిన షేక్ సాబీర్ ఆర్థిక పరిస్థితి బాగాలేదు తెలుసుకున్న మనసున్న మహారాజు గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా నేను తోడున్నానంటూ అందరి మన్ననలు పొందుతున్న టిఆర్ఎస్ జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌస్ ఉద్దీన్ ఆయన కు కొంత ఆర్థిక సాయం వైద్యం ఖర్చు లకు అందజేశాడు ఈ సందర్భంగా ఆయన బాధితుడుని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు ఉన్నాడు ఆయన త్వరగా కోలుకోవాలని దేవుని కృప తనకు తన కుటుంబానికి తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ ఎండి ఖలియుల్ల ఖాన్ కైరుద్దీన్ తదితరులు పాల్గొన్నారుమండలంలో సొసైటీ ర్యాంపుల లెక్కలు తేల్చి ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు, అలాగే లేని యెడల ఆదివాసీ ప్రజలను కూడగట్టి ఆందోళనలు చేపడతామన్నారు.



# గుడ్ ఫ్రైడే సందర్బంగా ఏసుక్రీస్తు శిలువ మార్గం

**చింతకాని, ఏప్రిల్ 18(మహా):** చింతకాని మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ మార్గాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ బహిరంగ సిలువ మార్గమునకు చర్చి ఫాదర్ రాఫాయేల్, మాల ధరించిన క్రైస్తవ స్త్రీలు,పురుషులు కలసి సిలువ ఎత్తుకొని క్రీస్తు సువార్త తెలియజేశారు.. ఈ సందర్భంగా ఫాదర్ ప్రసంగిస్తూ మానవాళి పాపాలను ఆయన తనపై వేసుకుని సిలువ మరణం పొందారని అన్నారు. ఏసుప్రభు చూపినటువంటి శాంతి , దయ , కరుణ , సేవ మొదలగు గుణాలను ఆయన మానవాళికి అందించారని తెలిపారు. అంతేకాకుండా ఎవరైతే పేదలకు సహాయం చేస్తారో అక్కడ నేను ఉంటాను అని, ఇతరులకు చేసే సహాయం నాకే సహాయం చేసినట్టే అని ఆయన అన్నారని తెలిపారు.

# చింతకానిలో ఫైవ్‌స్టార్ ఫైనాన్స్ దుర్మార్గం!

- కట్టాల్సింది కట్టినా... మరీ ఇంత వేధింపా?
- న్యాయస్థాన ఆగ్రహం... అయినా మారని ఫైనాన్స్ కంపెనీ తీరు.
- ఇంటిపై బెదిరింపులు... మహిళపై వేధింపుల మోత
- ఖమ్మంలో అడ్డంగా బయటపడిన ప్రైవేట్ ఫైనాన్స్ దందా

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా ప్రజలు అప్పుల బారిన పడితే బయటపడటం నరకయాతనగా మారింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు భరోసాగా కనబడే ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ఇప్పుడు వారి భవిష్యత్తును బలిగా తీసుకుంటున్న గద్దలుగా మారాయి. చింతకాని మండలంలో ఓ మహిళ చెల్లించాల్సినంత అప్పు తిరిగి చెల్లించినా, ఇంకా అధిక వడ్డీల పేరుతో రాత్రింబవళ్ళూ వేధింపులకు గురవుతున్నారు. కోర్టు ఆగ్రహించినా, పోలీస్ శాఖ దర్యాప్తు ప్రారంభించినా... ఫైవ్‌స్టార్ ఫైనాన్స్ సంస్థ తీరు ఏమాత్రం మారలేదు. దీనివల్ల ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దుష్టచత్రాలు మరోసారి ప్రజల ముందుకు వచ్చాయి. ఇది కేవలం వ్యక్తిగత ఘటన కాదు... ఇది పేదలపై ఆర్థిక దోపిడీని చాటిచెప్పే ఘోర ఉదాహరణ. ప్రభుత్వ, పోలీస్ వ్యవస్థలు ఎంత నిష్క్రియంగా ఉన్నాయో ఈ సంఘటన వెల్లడిస్తోంది. ఈ నేపథ్యంలో చింతకాని మండల మహిళ విజయలక్ష్మి ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక వేధింపుల కథనం చదివితే... మనలో ప్రతి ఒక్కరికీ ఇది నిజంగా సంఘటించవచ్చన్న భయం కలుగుతుంది. మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలానికి చెందిన వందనం గ్రామానికి చెందిన విజయలక్ష్మి అనే మహిళ 2019లో భర్త యాక్సిడెంట్‌కు సంబంధించిన వైద్య ఖర్చుల నిమిత్తం ఫైవ్‌స్టార్ ఫైనాన్స్ సంస్థ వద్ద ఇంటి పత్రాలు అప్పగించి రూ. 2.5 లక్షలు అప్పుగా తీసుకుంది. అప్పటి నుండి ఆమె ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రతినెలా కిస్తీ చెల్లిస్తూ వచ్చింది. ఆమె చెల్లించిన మొత్తం అసలు అప్పును మించి పోయింది. అయితే సంస్థ ప్రతినిధులు ఆమెపై ఇంకా వడ్డీలు బాకీగా ఉన్నాయంటూ, రాత్రింబవళ్ళూ వీడియో కాల్స్ చేస్తూ అసభ్య పదజాలంతో వేధిస్తున్నారు. ఆమెపై కోర్టులో కేసు వేసిన సంస్థపై విచారణ చేసిన న్యాయమూర్తి, మహిళ అప్పు తిరిగి చెల్లించిందని, ఆమెను ఎందుకు వేధిస్తున్నారంటూ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. న్యాయస్థాన ఆగ్రహాన్ని కూడా లెక్కచేయకుండా సంస్థ దాష్టీకంగా వ్యవహరిస్తోంది. బాధితురాలు ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా, కేసును క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. క్రైమ్ శాఖ నుంచి కంపెనీకి ఫోన్ వెళ్లినప్పటికీ, సంస్థ ససేమిరా అంటోంది. ఇటీవల బాధితురాలిని భయపెట్టేందుకు, ఆమె ఇంటిపై "ఈ ఇల్లు ఫైనాన్స్ కంపెనీ ఆధీనంలో ఉంది" అంటూ గోడలపై రాసేసి బెదిరింపులకు పాల్పడింది. ఇంతటి దాష్టీకానికి వ్యతిరేకంగా ఆమె తన బావతో కలిసి ఫైనాన్స్ సంస్థ ఎదుట నిరసన వ్యక్తం చేసింది. అయినా "ఇంకా డబ్బులు కడితేనే వదిలేస్తాం" అంటూ సంస్థ హుకుం జారీచేసింది. ఆమె చింతకాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో అడిషనల్ డీసీపీని ఆశ్రయించింది. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు వినియోగదారులపై ఎలా ఆధిపత్యం చెలాయిస్తున్నాయో స్పష్టంగా తెలియజేస్తోంది. మహిళలు, పేదలు ముఖ్యంగా ప్రైవేట్ సంస్థల లబ్ధిదారులుగా కాకుండా బానిసలుగా మారుతున్న పరిస్థితి ఇది. అధిక వడ్డీలు, బెదిరింపులు, కోర్టులూ పట్టించుకోకపోవడమే కాకుండా పోలీసులు కూడా మౌనంగా ఉండడం కలకలం రేపుతోంది.





# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో 16వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ఏప్రిల్ -18, మహా:** ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు రూ. 100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్దతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరిమితితో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.